

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

కడప : భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని డిఆర్‌ఒ విశ్వేశ్వర నాయుడు గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లాలోని 33 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బద్వేల్ రెవెన్యూ డివిజన్‌లోని అట్లూరు,కమలకూరు, బి. కోడూరు మండలంలోని కోడూరు, బి మఠం మండలం గుండాపురం, బద్వేల్ మండలంలోని అప్పాజీపేట, కలసపాడు మండలంలోని మామిళ్లపల్లె, మైదుకూరు మండలంలోని గంజికుంట, పోరుమామిళ్ల మండలంలోని రంగసముద్రం, కాశినాయన మండలంలోని గంగనపల్లెలో సదస్సులుంటాయన్నారు. ఇంకా పులివెందుల రెవెన్యూ డివిజన్‌లో చక్రాయపేట మండలంలోని నెర్సుపల్లి, లింగాల మండలంలోని పెద్దకుడాల, పులివెందుల మండలంలోని ఉలిమెల్ల , జమ్మలమడుగు, కడప రెవెన్యూ డివిజన్లలో సదస్సులుంటాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

సామాన్యులపై రిజిస్ట్రేషన్ భారం



- భూముల విలువతోపాటు రిజిస్ట్రేషన్ ఫీజు గణనీయంగా పెంపు - జనవరి 1 నుంచి అమలులోకి కొత్త ఛార్జీలు

ప్రజాశక్తి- పులివెందుల టౌన్

రాబోయే కొత్త సంవత్సరంలో భూములు, స్థలాలు, ఇళ్ల కొనుగోలు చేసే, విక్రయించే వారిపై రిజిస్ట్రేషన్ భారం పడనుంది. ముఖ్యంగా పట్టణంలో కమర్షియల్ ఏరియాకు సంబంధించి ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అదనపు ఛార్జీలు వసూలు చేయనున్నారు. ప్రస్తుతం ఎకరా ధర రూ.22 లక్షలు ఉంటే ఆ భూమిని బయట వ్యక్తులకు విక్రయిస్తే రిజిస్ట్రేషన్ ఫీజు 7.5 శాతం అంటే రూ. 1.65 లక్షలు వసూలు చేస్తారు. రాబోయే కాలంలో ప్రభుత్వం 15 శాతం భూమి విలువ పెంచితే ఈ ప్రాంతంలో ఎకరాకు అదనంగా రూ. 3.30 లక్షలు చొప్పున రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. అప్పుడు ఎకరా విలువ రూ.25.30 లక్షలు అవుతుంది. ఈ విధంగా చూస్తే దీనిపై రిజిస్ట్రేషన్ చేయించేందుకు ఎకరానికి రూ.1.89,750 అవుతుంది. అంటే రిజిస్ట్రేషన్ చెల్లిస్తున్న దాని కంటే ఎకరానికి అదనంగా రూ.24,750 కట్టాల్సి ఉంది. నియోజకవర్గంలో ఉద్యానవన పంటలైన చీనీ, అరటి అధికంగా పండించడంతో



అధికంగా స్థిరపడిన వారి సంఖ్య ఎక్కువగా ఉంది. భూముల ధరలు కూడా అధికంగా ఉన్నాయి. వ్యవసాయేతర భూముల విలువలు గణనీయంగా పెరిగే అవకాశాలున్నాయంటున్నారు. ఇప్పటికే ఇక్కడి భూముల ధరల సవరణ కమిటీలు ధరలు పెంపుపై సర్కారుకు ప్రతిపాదించాయి. ప్రస్తుతం ఉన్న మార్కెట్ ధరలు, డిమాండుకు అనువుగా ధరలు పెంపుపై అధికారులు పక్కప్రణాళిక ప్రతిపాదనలు చేసేలా మార్గదర్శకాలు జారీ చేశారు. విలువల సవరణ ప్రతిపాదనలకు జిల్లా కమిటీల ఆమోదం తెలిపిన తర్వాత ఈ నెల 20న స్టార్ కార్యాలయాల నోటీసు బోర్డుల్లో కొత్త ధరలు ప్రజలకు అందుబాటులో ఉంచారు. ఈ నెల 24 వరకు వచ్చిన అభ్యంతరాలు, సలహాలు, సూచనలను ఈ నెల 27న పరిశీలిస్తారు. 2025 జనవరి 1 నుంచి కొత్త రిజిస్ట్రేషన్ విలువలు అమలు చేసేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని జిల్లా రిజిస్ట్రార్లను ఆదేశిస్తూ రాష్ట్ర రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ ఐజీ శేషగిరిబాబు ఈనెల 16న ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ మార్గ దర్శకాలకు అనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు. తాజా నిర్ణయంతో ప్రస్తుత ధరలపై 10 నుంచి 15 శాతం వరకు ధరలు పెరుగుతాయని అంచనా వేస్తున్నారు.

పట్టణ ప్రాంతాల్లో గణనీయంగా పెంపు

ముఖ్య పట్టణాల్లో భూముల విలువలు గణనీయంగా పెరగబోతున్నాయి. ప్రస్తుతం రూ.50 లక్షలు విలువైన ప్లాట్ కొనుగోలు చేస్తే రిజిస్ట్రేషన్ ఛార్జీలు రూ.4 లక్షలు. ఇప్పుడు దాని విలువ 30 శాతం పెరిగితే రిజిస్ట్రేషన్ చార్జీలు అదనంగా రూ.2.50 లక్షలు అంటే రూ.6.50 లక్షలు కట్టాల్సి వస్తుంది. రూరల్ ప్రాంతంలో రూ.30 లక్షల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలంటే ప్రస్తుతం రూ.2.40 లక్షలు అవుతుండగా. అవి 2 లక్షలకు పెరగనున్నాయి. ఇలా అన్ని చోట్లా భూముల విలువను బట్టి రేట్లు భారీగా పెరిగిపోనున్నాయి. జనవరి 1 నుంచి ఈ పెరుగుదల అమల్లోకి రానుంది. ఈ మేరకు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఇటీవల మెమో, ప్రొసీడింగ్స్ జారీ చేశారు ధరల పెంపుతో ప్రస్తుతం ఆపార్ట్మెంట్ం క్రయ విక్రయాలు సైతం భారం కాబోతున్నా యంటున్నారు.

ఉపాధిపై గొడ్డలి పెట్టు

భూములు, రిజిస్ట్రేషన్ల పెంపు నిర్ణయం ఉపాధి రంగంపై తీవ్ర ప్రభావం చూపనుందంటున్నారు. జిల్లావ్యాప్తంగా వందలాది మంది రియల్ ఎస్టేట్ వ్యాపారంపై ఆధారపడి జీవిస్తున్నారు. అలాగే రియల్ ఎస్టేట్ వ్యాపారం కారణంగా ప్రభుత్వానికి కూడా పెద్దమొత్తంలో ఆదాయం సమకూరుతోంది. ఆరు నెలల కిందట పెంచిన ధరల కారణంగా కొంతమేరకు రియల్ వ్యాపారం తగ్గిపోయిందంటున్నారు. మళ్లీ గోరు చుట్టపై రోకలి పోటులాగా భూముల విలువలు, రిజి స్ట్రేషన్ ఛార్జీలు పెరగబోతుండడంతో ఇక రియల్ ఎస్టేట్ కుదేలు కానుందంటున్నారు. కరోనా ప్రభావం నుంచి కోలుకుంటున్న రియల్ ఎస్టేట్ రంగం ధరల పెంపు నిర్ణయంతో కుప్పకూలిపోయే అవకాశాలు లేకపోలేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఈ వ్యాపారంపై ఆధారపడ్డ వారంతా ప్రత్యామ్నాయ ఉపాధి వెతుక్కోవాల్సిన పరిస్థితి తప్పకపోవచ్చంటున్నారు.

తారుమారుకానున్న భూముల క్రయవిక్రయాలు

రాష్ట్రప్రభుత్వం భూముల విలువలు అలాగే రిజిస్ట్రేషన్ ఛార్జీలను పెంచేందుకు తీసుకోబోతున్న నిర్ణయం జిల్లాపై తీవ్రప్రభావం చూపనుందంటున్నారు. జిల్లా రిజిస్ట్రేషన్ శాఖ, రెవెన్యూశాఖ అధికారులు విలువలు, ధరల పెంపు పై చేసిన ప్రతిపాదనలకు సర్కారు గ్రీన్ సిగ్నల్ జారీచేయడంతో అంతటా ఆందోళన మొదలైంది. ఆరు నెలల కిందట జిల్లాలో భూముల విలువలు, రిజిస్ట్రేషన్ ఛార్జీలను భారీగా పెంచారు. వాటి నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న రియల్ ఎస్టేట్ వ్యాపారంపై సర్కారు తాజా నిర్ణయం పిడుగుపాటులా పరిణమించనుంది.

- రామనారాయణరెడ్డి, రియల్ ఎస్టేట్ వ్యాపారి, పులివెందుల

సామాన్యులు భూములు కొనే పరిస్థితి ఉండదు

భూముల విలువ పెంచడం వల్ల సామాన్య ప్రజలు భూమి కొనే పరిస్థితి ఉండదు. భూమి విలువ పెరగడంతోపాటు రిజిస్ట్రేషన్ విలువ కూడా పెరిగి సామాన్యుడికి మరింత భారం అవుతుంది. దీంతో సామాన్యులు భూములు కొనే పరిస్థితి ఉండదు.

- రామాంజనేయులు, చిన్నకారు రైతు పులివెందుల



సమస్యలు వింటున్న మాజీ సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి

అధైర్య పడకండి తోడుగా ఉంటా

సమస్య ఉంటే నేరుగా నాతో చెప్పండి
వచ్చే ఎన్నికల్లో గెలిచేది మనమే
ప్రజా సమస్యలపై పోరాటం చేస్తా
ప్రజాదర్బార్‌లో మాజీ సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

అధైన పడకండి నీకు నేను తోడుగా ఉంటాను, సమస్యలు ఉంటే నేరుగా నాతో చెప్పాలని, వచ్చే ఎన్నికల్లో గెలిచేది మనమేనని, సమస్యలపై పోరాటం చేస్తామని మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి అన్నారు. నాలుగు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా మూడో రోజు గురువారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఆయనని కలిసి సమస్యలను తెలియజేశారు. జగన్ స్పందిస్తూ ప్రతి ఒక్కరికీ న్యాయం జరగకపోతే పోరాటం చేసే దానికి సిద్ధంగా ఉన్నామని వారికి భరోసా ఇచ్చారు. ఇకపై ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని నాయకులకు స్పష్టత ఇచ్చారు. ప్రజాదర్బార్‌కు వచ్చిన ప్రజలు, వైసిపి శ్రేణుల సమస్యలను ఓపిగ్గా వింటూ చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరిస్తూ తోడుగా నేనుంటానని వారికి భరోసా ఇచ్చారు. ప్రజలు ఈ సందర్భంగా పెన్షన్ తొలగింపు, విద్యుత్ ఛార్జీలు పెంపు తదితర సమస్యలను జగన్ దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకూ పోరాటం చేస్తానని, మనకు అన్యాయం జరిగితే న్యాయపరంగా ముందుకువెళ్దామని, ఎవరు అధైర్య పడకుండా ముందుకు వెళ్లాలన్నారు

జగన్‌ను కలిసేందుకు పోటెత్తిన జనం

జగన్ మోహన్‌రెడ్డిని కలిసేందుకు రాయలసీమ జిల్లాల నుంచి భారీగా జనం తరలివచ్చారు. మునుపు ఎన్నడూ లేని విధంగా ప్రజలతో గడుపుతుండడంతో ఆయన కలిసేందుకు భారీగా జనం తరలివచ్చారు. జగన్ కార్యాలయంతోపాటు ప్రాంగణం అంతా జనాలతో నిండిపోయింది. ఇసుక వేస్తే రాలని జనం రావడంతో వారిని అదుపు చేయలేక పోలీసులు నానా తంటాలు పడాల్సి వచ్చింది.

కార్యకర్తల తోపులాట..

జగన్‌మోహన్‌రెడ్డి క్యాంప్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ఉదయం 9:30 గంటలకు జగన్ తన క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించేందుకు వచ్చిన వెంటనే అక్కడికి వచ్చిన జనం జగన్ కలిసేదుకు భారీగా జనం రావడంతో తోపులాట జరిగింది. ఈ క్రమంలో కార్యాలయం కిటికీ అద్దాలు ధ్వంసమయ్యాయి. పోలీసులు ఎంత చెప్పినా ప్రజలు వినకపోవడంతో పరిస్థితిని అదుపు చేసేందుకు లాఠీఛార్జ్ చేశారు. ప్రజలను కంట్రోల్ చేయడానికి రోప్ తెచ్చి పోలీసులు అదుపు చేశారు. తర్వాత ప్రజాదర్బార్ ప్రశాంతంగా జరిగింది.

వైసిపి ముఖ్య నేతలతో చర్చలు

వైసిపి ముఖ్యనేతలతో జగన్ పలు అంశాలపై చర్చించారు. రాయలసీమ జిల్లాలోని పలువురు నాయకులు జగన్ కలిశారు ఈ సందర్భంగా జిల్లాలలోని రాజకీయ విషయాలపై చర్చించినట్లు సమాచారం. శుక్రవారం చేపట్టబోయే విద్యుత్ ఛార్జీల పెంపు ధర్నాను విజయవంతం చేసేందుకు వైసిపి శ్రేణులను సన్నాయత్నం చేయాలని నాయకులకు చెప్పినట్టు తెలుస్తుంది. కార్యక్రమంలో వైసిపి అధ్యక్షులు రవీంద్రనాథ్‌రెడ్డి, కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్.అవినాష్‌రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, కడప, రాయచోటి, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యేలు అంజద్‌బాషా, గడికోట శ్రీకాంత్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, శాసనమండలి మాజీ ఉపాధ్యక్షులు సతీష్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

30న నిరసనను విజయవంతం చేయాలి

- ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై రాజ్యసభలో అవమానకరమైన, అప్రతిష్టాకరమైన వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షా రాజీనామా కోరుతూ ఈ నెల 30న కడపలో నిర్వహించే నిరసనను విజయవంతం చేయాలని ప్రజాసంఘాల ఐక్య వేదిక కన్వీనర్ డాక్టర్ సి. ఓబుల్‌రెడ్డి, కో-కన్వీనర్ బి.లక్ష్మి రాజా, డిఇ గుర్రప్ప పిలుపునిచ్చారు. గురువారం ఇంజినీర్స్ భవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం రిటైర్డ్ డిఇ గుర్రప్ప అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వ్యాఖ్యలపై దేశ వ్యాపితంగా ఆగ్రహావేశాలు పెల్లుబికినా, నిరసనలు వెల్లువెత్తినా అమిత్ షా, ప్రధాని నరేంద్ర మోడీ ఇందుకు బాధ్యత వహించడానికి, దిద్దుబాటు చర్యలు చేపట్టకపోవడం దారుణమని వాపోయారు. ప్రజా సంఘాల ఐక్యవేదిక, వామపక్షాలు సంయుక్తంగా నిరసన చేపట్టాలని నిర్ణయించాయన్నారు. ఈ దేశానికి కావాల్సింది ఒకే దేశం ఒకే ఎన్నిక కాదని, ఒకే దేశం- ఒకే విద్య, ఒకే దేశం-ఒకే వైద్యం, జమిలి ఎన్నికలు సహా పలు అంశాలపై చర్చించారు. ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు డాక్టర్ రాజా వెంగల్ రెడ్డి, గాలి చంద్ర, చంద్రశేఖర్, రఘునాథ రెడ్డి, వెంకటేశ్వర్లు, రామ్మోహన్, భాస్కర్, లెనిన్ ప్రసాద్, శంకర్, ఓబయ్య, ప్రసాద్, దివాకర్ బాబు, లక్ష్మీప్రసాద్, రామాంజనేయులు, కుమార్‌స్వామిరెడ్డి, శివరాం, దస్తగిరి రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, గంగసురేష్, చైతన్య, కృష్ణ, వెంకట శివ, పనిరాజ్ ప్రసంగించారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న యాసిన్ షరీఫ్

డిజైన్ థింకింగ్‌పై అవగాహన

ప్రజాశక్తి- కడప అర్బన్

కెఎస్‌ఆర్‌ఎం ఇంజినీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ డిపార్ట్‌మెంట్ వారు 'సమస్య-ఆధారిత డిజైన్ థింకింగ్ ఇన్నోవేషన్' పై 5 రోజుల అధ్యాపక అభివృద్ధి కార్యక్రమం చేపట్టారు. ఈనెల 26 - 30 వరకు నిర్వహిస్తున్నారు. గురువారం గౌరవ అతిథిగా స్టార్ టాప్ ఎనాబెలర్ ఐఎం బెంగళూరుకు చెందిన షేక్.యాసిన్ షరీఫ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజైన్ థింకింగ్, ప్రాక్టికల్ అప్రోచ్, అబ్జర్వేషన్ మెథడ్స్, డేటా సేకరణ, కేస స్టడీ, టీమ్ ప్రెజెంటేషన్ మీద విశ్లేశత్మక వివరణ ఇచ్చారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి.ఎన్. ప్రసాద్ మాట్లాడుతూ ఐడియా జనరేషన్ వర్క్ షాప్, ఇన్నోవేటివ్ సొల్యూషన్ డెవలప్‌మెంట్స్, స్టూడెంట్ రీసెర్చ్ సెంటర్ వంటి డిజైన్ థింకింగ్ ప్రాక్టికల్ సెషన్స్ మరిన్ని పెరగాలని కోరారు. ప్రోగ్రామ్ కన్వీనర్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్ హెచ్ఒడి డాక్టర్ విజయ కిషోర్ మాట్లాడుతూ ప్రొటో టైప్ డిజిటల్ టూల్స్, యూజర్ టెస్టింగ్ మెథడ్స్, ప్రొటోటైప్ రిఫైనేమెంట్ వంటివి ఈ సదస్సు ద్వారా తెలుస్తుందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.ఎస్.ఎస్.మూర్తి, కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎం. మధుసూధన్ రెడ్డి, పి.సుబ్బారాయుడు, వివిధ కళాశాలల నుంచి ఫ్యాకల్టీ హాజరయ్యారు.

ప్రతి అర్జీకి పరిష్కారం చూపిస్తాం

ప్రజాశక్తి చింతాకొమ్మదిన్నె : రైతుల నుంచి వచ్చిన ప్రతి అర్జీకి పరిష్కారం చూపుతామని తహశీల్దార్ నాగేశ్వరరావు తెలిపారు. గురువారం మండల పరిధిలోని పబ్బాపురం గ్రామపంచాయతీలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు సదస్సులను ఏర్పాటు చేసిందన్నారు. రైతులు15 అర్జీలు అధికారులకు సమర్పించారు. **చెన్నూరు :** మండలంలో నెలకొన్న భూమస్యలను రెవెన్యూ సదస్సులు ద్వారా పరిష్కరించుకోవాలని కడప ఆర్‌డిఒ జాన్ ఎర్విన్ అన్నారు. గురువారం చెన్నూరులోని ఒకటో సచివాలయం పరిధిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా నెలకొన్న సమస్యలను 30 రోజుల్లోగా పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని అన్నారు. అనంతరం ప్రజల నుంచి భూ సమస్యలకు సంబంధించి అర్జీలను స్వీకరించారు.

న్యాయవాదుల దీక్షలకు సంఘీభావం

ప్రజాశక్తి - కడప

ఎన్‌డి పిఎస్ కోర్టును కడపలో అలాగే కొనసాగించాలని, కడప నుంచి తిరుపతికి తరలిస్తూ జారీచేసిన జీవో నెంబర్ 145ను రద్దు చేయాలంటూ కడప న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఎదుట చేపట్టిన నిరసన దీక్షలు గురు వారం నాటికి 20వ రోజుకు చేరుకున్నాయి. దీక్ష శిబిరాన్ని గురువారం పిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి సందర్శించి దీక్షలకు తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం ఒక వైపు మాటల్లో వికేంద్రీకరణ అంటూనే మరొక వైపు చేతల్లో కేంద్రీకరణ వైపు మొగ్గు చూపడం శోచనీయమని వాపోయారు. కడపలో ఎన్నాళ్లనుంచో ఉన్న ఎన్‌డి పిఎస్ కోర్టును తిరుపతికి తరలించాలని నిర్ణయించడం బాధాకరం అన్నారు. కడప జిల్లా మీద చంద్ర బాబు కక్ష కట్టినట్లు కనిపిస్తోంది అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చెప్పలి పుల్లయ్య, ప్రసాద్ గౌడ్, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న,వినయ్ పాల్గొన్నారు.

కడపలోనే కొనసాగేలా చర్యలు : ఎమ్మెల్సీ

ప్రజాశక్తి - కడప అర్బన్ : రాష్ట్రస్థాయి విలీనం తర్వాత ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయం కడపలోనే కొనసాగేలా రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ అధికారులను కలుస్తామని, ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్తామని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎం.వి.రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్సీ కార్యాలయంలో సేవ్ పబ్లిక్ సెక్టార్ కమిటీ కన్వీనర్ రఘునాథరెడ్డి, ఏపీజీబీ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జగదీష్ బృందానికి ఆయన ఈ మేరకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాటి రాయలసీమ గ్రామీణ బ్యాంక్ మరో రెండు గ్రామీణ బ్యాంకులతో విలీనమై ఏపిజిబి కడప హెడ్ క్వార్టర్స్‌గా తన ప్రస్థానం మొదలుపెట్టిందని పేర్కొన్నారు. అప్పుడు నుంచి ఇప్పటివరకు ఏపిజిబి విజయం వైపు దూరుకెళ్తోందన్నారు. సొంతభవనం, రూ.1400 కోట్ల మిగులు, దేశంలో ఎక్కడా లేని ఆర్‌బిఐ ఆమోదించిన చెస్ట్ సౌకర్యం, 552 బ్రాంచ్ కార్యాలయాలు, రైతులే నిర్మించి ఇచ్చిన ప్రజాభవనాలు ఏపిజిబి ప్రత్యేకత అన్నారు. సాంప్రదాయం ప్రకారం చూసినా, కేంద్ర ప్రభుత్వం ఆర్థిక శాఖ మార్గదర్శకాలు ప్రకారం చూసినా రాష్ట్రస్థాయి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని కడపలో కొనసాగించడం న్యాయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి ఈ అంశాలను తీసుకుపోతానని అన్నారు. మిగతా శాసన మండలి సభ్యులకు కూడా ఈ విషయాలను వివరిస్తానని అన్నారు.

ఆధార్ కేంద్రాన్ని సందర్శించిన ఎంపిడిఒ

ప్రజాశక్తి-బద్వేల్

మండలంలోని వీరపల్లి పంచాయతీ వెంకట్రాదినగర్ అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆధార్ క్యాంపును ఎంపిడిఒ మల్లేశ్వరి గురువారం సందర్శించారు. అనంతరం గ్రామంలో పర్యటించారు. ఆధార్ క్యాంప్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాన్నారు. గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా ముళ్లపొదలు పెరిగాయని, తొలగించాలని గ్రామస్తులు ఆమె దృష్టికి తెచ్చారు. ఉపాధి సమస్యల గురించి ఎపిఒ ప్రత్యూషతో కలిసి ఆరాతీశారు. అర్హులకు జాబ్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకుంటూ కొత్తవి మంజూరు చేస్తామని ఆమె చెప్పారు. ఆమె వెంట సర్పంచ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు కెఎస్‌ఆర్‌ఎం విద్యార్థులు

ప్రజాశక్తి - కడప అర్బన్



విద్యార్థులను అభినందిస్తున్న కోచ్, కరస్పాండెంట్

జాతీయస్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ 68వ పోటీలకు కెఆర్ ఆర్‌ఎం ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ఎంపి కయ్యారని కోచ్ వెంకటేష్, కరస్పాండెంట్ ఇంతియాజ్ ఉర్ రహిమాన్ తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలలో పత కాలు సాధించిన క్రీడాకారులను గురువారం స్కూల్లో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ తరపున జనవరి 1నుంచి 6 వరకు చత్తీష్‌ఘడ్ రాష్ట్రం రాయపూర్‌లో నిర్వహించే జాతీయ స్థాయి పోటీలలో తమ విద్యార్థులు పాల్గొంటారని చెప్పారు. రాష్ట్ర స్థాయి పోటీలలో 50 కిలోల కురాష్ (కుస్తీ) విభాగంలో సుహృత్, 60 కిలోల విభాగంలో షేక్ నవాజ్ ఉర్ రహిమాన్ అండర్ - 19 విభాగంలో పథకాలు సాధించారని పేర్కొన్నారు. అండర్- 17 విభాగంలో సుశాంత్, యశ్వంత్ పథకాలు సాధించారని తెలిపారు. జాతీయ స్థాయి పోటీలలో పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.



ఆందోళన చేస్తున్న మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు

ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్

ప్రజాశక్తి- కడప అర్బన్

నగరపాలక సంస్థలో పని చేస్తున్న ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) జిల్లా ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్ డిమాండ్ చేశారు. గురువారం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులతో పాటు ఇంజినీరింగ్ కార్మికులకు వేతనాలు ఇవ్వాలని కోరారు. ఉద్యోగ విరమణ వయసు 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచాలని పేర్కొన్నారు. సమ్మె కాలపు జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మట్టి ఖర్చుల కింద రూ. 20 వేలు ఇవ్వాలని తెలిపారు. 60 సంవత్సరాలు దాటిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని పేర్కొన్నారు. విరమణ బెనిఫిట్స్ రూ. 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జనవరి 3న ధర్నా చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రారెడ్డి, వెంకటసుబ్బయ్య, ఫెడరేషన్ జిల్లా కోశాధికారి గోపి, ఉపాధ్యక్షులు కంచుపాటి తిరుపాల్, సహాయ కార్యదర్శులు బ్రహ్మానందరెడ్డి, ఆనందరావు, నగర అధ్యక్షులు రవి, డ్రైవర్స్ యూనియన్ నగర అధ్యక్షులు కిరణ్, ఉపాధ్యక్షుడు ఇతడి ప్రకాష్, పర్మనెంట్ ఉద్యోగుల సంఘం నాయకులు శివ కొండయ్య కార్మికులు పాల్గొన్నారు.

టిడిపి, వైసిపి దొందూ దొందే : పిసిసి

ప్రజాశక్తి - కడప

ప్రజలను బాదడంలో, అప్పులు చేయడంలో వైసిపి, టిడిపి దొందూ దొందే అని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు ప్రభుత్వం బాదుడు ప్రభుత్వంగా తయారు కావడం శోచనీయం అన్నారు. ఈ 6 నెలల కాలంలో అనేక విధాలుగా ప్రజలపై భారం మోపిందన్నారు. సర్దుబాటు ఛార్జీల పేరుతో విద్యుత్ వినియోగదారులపై రు 15,485 కోట్ల అదనపు భారం మోపింది అన్నారు. త్వరలో గ్రామాలు, పట్టణాలు, నగరాలలో భూములు, నివాస, వాణిజ్య భవనాలు, అపార్ట్మెంట్లు, ప్లాట్‌లపై 20 శాతం రిజిస్ట్రేషన్ ఛార్జీల పెంచబోతోంది పేర్కొన్నారు. పట్టణాలు, నగరాలలో నీటి సరఫరాపై యూజర్ ఛార్జీలు విధంచబోతోంది అన్నారు. వస్తువులపై ఒక శాతం వరద సెస్ విధించాలని నిర్ణయించింది చంద్రబాబు కూటమి ప్రభుత్వం అని విమర్శించారు. కూటమి అధికారంలోకి వచ్చిన తొలి 7 నెలల్లోనే రూ. 59 వేల కోట్ల అప్పు చేసింది అన్నారు. 2024- 25 ఆర్థిక సంవత్సరంలో రూ. 91,443 కోట్ల అప్పు చేస్తామని బడ్జెట్‌లోనే పేర్కొంది అని తెలిపారు. రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రాంటు రూపంలో నిధులు ఇవ్వాలని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఆ పని చేయకుండా అప్పు కోసం ప్రాకులాడడం గర్హనీయం అన్నారు సమావేశంలో కడప అసెంబ్లీ కో-ఆర్డినేటర్ బండి జకరయ్య, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సత్తార్, డిసిసి మాజీ ఉపాధ్యక్షులు కదిరి ప్రసాద్ గౌడ్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు, మాజీ నగర మహిళా అధ్యక్షులు నాగరత్నగౌడ్ పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న తులసిరెడ్డి



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వైయూవీ విసి కృష్ణారెడ్డి

కడప సంస్కృతి, సంప్రదాయాలు గొప్పవి

- వైవీయూ విసి కృష్ణారెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్

దేశంలో విభిన్న సంస్కృతి, సంప్రదాయాలు ఉన్న మనమంతా ఒక్కటే అని యోగి వేమన యూనివర్సిటీ విసి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం యోగి వేమన యూనివర్సిటీ ప్రాంగణంలో భారత ప్రభుత్వ నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో ఇంటర్ డిస్ట్రిక్ట్ యూత్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ విశాఖపట్నానికి చెందిన యువత కడప జిల్లా చరిత్రను, విశిష్టతను తెలుసుకొనేందుకు ఇక్కడికి రావడం అభినందనీయ మన్నారు. ఈనెల 26 నుంచి 30 వరకు జిల్లా పరిధిలోని వివిధ ప్రాంతాలను యువత సందర్శిస్తారని అన్నారు. ఇతర ప్రాంతాలలోని వారసత్వ కట్టడాలను చూడడం ద్వారా సమాజం పైన యువతకు ఒక అవగాహన ఏర్పడుతుందని అన్నారు. వైవీయూ కళాశాల ప్రిన్సిపల్ రఘునాథరెడ్డి మాట్లాడుతూ కడప జిల్లాలో వారసత్వ కట్టడాలు చరిత్ర బహు ప్రాముఖ్యత గలదని అన్నారు. వైవీయూ రిజిస్ట్రార్ పుత్తా పద్మ మాట్లాడుతూ యువజనుల కోసం ప్రత్యేకంగా సంస్కృతి సాంప్రదాయాలకు ఇలాంటి వేదికలు రూపొందించినప్పుడు ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలని యువతకు పిలుపునిచ్చారు. నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి మణికంఠ మాట్లాడుతూ జిల్లాలో విశిష్టత కలిగిన గండికోట, ఒంటిమిట్ట, సిద్ధవటం, అమీన్ పీర్ దర్గా, సిమెంటు కర్మాగార పరిశ్రమలు, నాపరాయి గనులను యువత వీక్షించే విధంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమం జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ కడప అంటే బాంబుల గడ్డ కాదు కవుల నిలయం అన్నారు. కార్యక్రమంలో వైవీయూ ఎన్ఎస్ఎస్ లక్ష్మి, నెహ్రూ యువ కేంద్ర అకౌంట్స్ ఆఫీసర్ బాబు రెడ్డి, సిబ్బంది, జాతీయ సేవ కార్యకర్తలు, విశాఖ యువత పాల్గొన్నారు.



రైతులకు సూచనలిస్తున్న వ్యవసాయాధికారులు

31లోపు పంటలకు బీమా చేయించుకోవాలి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ద్వారా ఈనెల 31లోపు పంటలకు బీమా తప్పక చేయించుకోవాలని వ్యవసాయ సంచాలకులు నరసింహారెడ్డి, ఎఒ శ్రీకాంత్‌రెడ్డి రైతులకు సూచించారు. మండలంలోని మాలెపాడు గ్రామంలో గురుఆరం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రబీ పంటలైన వరి, శనగ, మినుము, వేరుశనగ, నువ్వు పంటలకు ధ్రువీకరణ పత్రాలు తీసుకొని సంబంధిత అధికారుల ద్వారా సిఎస్‌ఇలో నమోదు చేసుకోవాలని తెలిపారు. తెగుళ్లు, పురుగుల నివారణకు రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

ట్రిపుల్‌ఐటిలో సెమిస్టర్ పరీక్ష వాయిదా

ప్రజాశక్తి - వేంపల్లె

మండలంలోని ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ ట్రిపుల్‌ఐటిలో విద్యుత్ అంతరాయంతో ఇంటర్మీడియట్ (పి-1)మొదటి సంవత్సరం సెమిస్టర్ పరీక్ష వాయిదా పడింది. ఆర్కే వ్యాలీ డైరెక్టర్ కుమారస్వామి తెలిపిన వివరాల మేరకు.. ట్రిపుల్‌ఐటిలో గురువారం తెల్లవారుజామున రెండు గంటల నుండి ఉదయం 8 వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోయిందన్నారు. ఇడుపులపాయ ఆర్జీయూకేటీ పరిధిలో చదువుతున్న ఆర్కే వ్యాలీ, ఒంగోలు ట్రిపుల్‌ఐటి విద్యార్థులు దాదాపు 8,600 మంది చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నారని తెలిపారు. క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న అధ్యాపకులు, ఇతర ఉద్యోగుల 300 కుటుంబాలున్నాయని తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఆన్‌లైన్‌లో సెమిస్టర్ పరీక్ష ఉండగా విద్యుత్ సరఫరా లేకపోవడంతో ఉదయం జరగాల్సిన పరీక్షలను మధ్యాహ్నానికి వాయిదా వేశామన్నారు. గత ఆదివారం కూడా అర్ధరాత్రి సమయంలో దాదాపు మూడు గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిచి పోయిందన్నారు. ట్రిపుల్‌ఐటిలో గతంలో ఇలా ఎన్నడూ కరెంటు కోత లేదన్నారు. వారంలోపే రెండు దపాలు విద్యుత్తు అంతరాయం జరగడం పలు అనుమానాలకు దారి తీస్తోందన్నారు. విద్యుత్ ఉన్నతాధికారులకు తెలుపగా సమస్యను పరిష్కరించి ఉదయం ఎనిమిది గంటలకు విద్యుత్తు సరఫరాను పునరుద్ధించారన్నారు. మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని విద్యుత్ అధికారులు తెలిపారు.

'పోరుబాట'కు తరలిరండి : ఎంపీ

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచడాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన పోరుబాట నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆ మేరకు పులివెందులలో ఉదయం 10 గంటలకు పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. నిరసన కార్యక్రమంలో తనతోపాటు వైఎస్ మనోహర్‌రెడ్డి, వైఎస్ మదనమోహన్‌రెడ్డి, ఎస్‌వి సతీష్ కుమార్‌రెడ్డి పాల్గొననున్నట్లు తెలిపారు. పాత ఎమ్మెల్యే కార్యాలయం నుంచి మినీ సెక్రటేరియట్ దగ్గర ఉన్న కరెంట్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించ నున్నట్లు తెలిపారు. కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, జెసిఎస్ ఇన్‌ఛార్జిలు, యూత్ నాయకులు, కుల సంఘ నాయకులు హాజరుకావాలన్నారు.

ఖాజీపేట : కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలకు నిరసనగా శుక్రవారం పోరుబాట నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వైసిపి మండల కన్వీనర్ దుగ్గిరెడ్డి మురళిమోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మైదుకూరులోని వైసిపి కార్యాలయం నుంచి నంద్యాల రోడ్డులో ఉన్న విద్యుత్ శాఖ డిఇ కార్యాలయం వరకు ర్యాలీ ఉంటుందన్నారు. వైసిపి శ్రేణులు, అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తప్పక హాజరుకావాలని పిలుపునిచ్చారు. బూత్ కమిటీ కన్వీనర్లు, కుల సంఘాలు, వ్యాపార సంఘాల నాయకులు, విద్యార్థి విభాగ నాయకులు కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు.


సమస్యలను సభ దృష్టికి తెస్తున్న సభ్యులు

అధికారులకు ప్రజా సమస్యలు పట్టడం లేదు

- బడ్జెట్ సమావేశంలో సభ్యుల ఆగ్రహం

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

అధికారులకు ప్రజల సమస్యలు ఏమాత్రం పట్టడం లేనట్లు వ్యవహరిస్తున్నారని మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు సూర్యనారాయణరెడ్డి, కౌన్సిలర్ అలీ పేర్కొన్నారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో గురు వారం బడ్జెట్‌పై సమావేశం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ఎం. హర్షవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన కమిషనర్ శేషఫణి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సూర్యనారాయణరెడ్డి, అలీ మాట్లాడుతూ శానిటైజేషన్‌లో దినసరి కూలీలుగా పనిచేస్తున్న ఆరుమందిని తొలగించి, వారి స్థానంలో కొత్త వారిని నియమించడం పట్ల ఆక్షేపణ తెలిపారు. నీటి సౌకర్యం నిమిత్తం పట్ట ణంలో నాలుగు బోర్లను వేయించి, వాటికి కనెక్షన్లు ఎందుకు ఇవ్వలేదని అధి కారులను ప్రశ్నించారు. పందులు, కుక్కలు అధికమై ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారని వివరించారు. వీటిపై చర్యలు ఏమాత్రం తీసుకోవడం లేదన్నారు. సెంటు, రెండు సెంట్లలో ఇళ్లు నిర్మిం చుకునే వారికి ప్లాన్ అప్రూ వల్ అంటూ వారిపై భారం వేయవద్దని కోరారు. చిన్న ఇళ్లు నిర్మించుకునే వారికి సాధారణ పన్నులు వసూలు చేయాలన్నారు. ఆర్‌టిపిపి నుంచి ఫ్లై యాష్ లోడుతో వచ్చే వాహనాలు రోడ్డుపై అధికంగా బూడిద వెదజల్లుతూ పోతున్నాయని కౌన్సిలర్ ఎరికలరెడ్డి సభ దృష్టికి తెచ్చారు. రోడ్డు పై యాష్, దుమ్ము పడుతోందని ప్రజలు ఇబ్బందులు పడు తున్నారని చర్యలు తీసు కోవాలని ఆయన కోరారు. ప్రొద్దుటూరు రోడ్డు లే అవుట్‌లో ప్రభుత్వం మం జూరు చేసిన గృహాల్లో కొందరు నివాసాలు ఉంటు న్నారని, కనీస వసతులు కల్పించాలని ఒకటవ వార్డు కౌన్సిలర్ శిరీషా అధికారులను కోరారు.

రేపు మండల స్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలు

ప్రజాశక్తి - ఖాజీపేట

ఖాజీపేట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం మండల స్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలు ఉదయం 10 గంటలకు జరగనున్నట్లు ఎంఇఒ నాగ స్వర్ణలత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మాత్రమే అర్హులని పేర్కొన్నారు.

కారు, మోటర్ బైక్ ఢీ : వృద్ధుడి మృతి

ప్రజాశక్తి - సింహాద్రిపురం

కారు, మోటర్ బైక్ ఢీకొన్న సంఘటనలో కసనూరు గ్రామానికి చెందిన నీలకంఠారెడ్డి(65) అనే రైతు మృతి చెందాడు. గురువారం సాయంత్రం కసనూరు నుంచి తన పొలానికి బైక్‌లో వెళుతుండగా అగ్రహారానికి వెళ్లే దారిలో కారు బైక్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో నీలకంఠారెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తులసి నాగప్రసాద్ తెలిపారు.

డిడిలు చెల్లించినా అందని రాయితీ పైపులు

నేడు మండల సర్వసభ్య సమావేశంలోనైనా పరిష్కారం లభించేనా..!


బిదనంచర్ల వద్ద నిలిచిన మురుగునీరు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండలంలోని రైతులు గత ఏడాది నవంబర్‌లో రాయితీ పైపుల కోసం డీడీలు చెల్లించారు. నేటికీ పైపులు అందక వారు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సొంత నియోజకవర్గమైన పులివెందులలో పాడాను ఏర్పాటు చేశారు. ఈ పాడా కింద రైతులకు రాయితీతో పీవీసీ పైపులను అంద జేశారు. చివరి దశలో 204 మంది రైతులు దాదాపు రూ.20 లక్షలు డీడీల రూపంలో సంబంధిత కంపెనీకి చెల్లించారు. ఈ పైపుల కోసం రైతుల అనేక మార్లు అధికారులను కలిశారు. ఫలితం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో మురుగునీరు రోడ్డుపైకి రావడంతో ప్రజలు అవస్థలు పడు తున్నారు. ముఖ్యంగా బిదనంచెర్ల గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మురుగునీరు నిలుస్తుండడంతో ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ మురుగునీరు ఆర్అండ్‌బి రోడ్డుకు పక్కనే దాదాపు ఒక కిలోమీటరు మేర నీరు నిరంతరాయంగా పారుతోంది. ఈ కారణంగా రోడ్డు సైతం దెబ్బ తినే అవకాశం ఉందని ప్రజలు పేర్కొంటున్నారు. మండలంలో మూడు పశు వైద్య ఆసుపత్రులకు ఒక్కరే డాక్టర్ ఉండడంతో పాడి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. తమ పశువులకు ఏ చిన్న జబ్బు వచ్చినా ప్రయివేట్ వారిని ఆశ్రయించాల్సి వస్తోందని పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇతర సమస్యలను గురువారం ఎంపిడిఒ సభా భవనంలో జరిగే మండల సర్వ సభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు చర్చించి వాటిని పరిష్కరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.


ఆర్అండ్‌బి రోడ్డు పక్కనే పోతున్న నీరు

హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలి



నిరసన వ్యక్తం చేస్తున్న మున్సిపల్ కార్మికులు, నాయకులు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరి ష్కరించాలని, వారికి ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలని యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక మాస్టర్ పాయింట్ వద్ద గురువారం పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్క రించాలని జమ్మలమడుగు మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు బి.నాగన్న, కార్యదర్శి సి.శేఖర్ ఆధ్వర్యంలో కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నాయకులు 2024 ఎన్నికల ప్రచారంలో పారిశుధ్య కార్మికుల సమస్యలు తీరుస్తామని చెప్పార న్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలవుతున్నా వాటి గురించి పట్టిం చుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ శాఖ మంత్రి స్పందించి తమ సమస్యలు తీర్చాలని కోరారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన జిఒలు అమలు చేయాలన్నారు. పారిశుధ్య కార్మికుల సమస్యల పట్ల కూటమి ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామన్నారు. వీరి నిరసనకు సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఏసుదాసు, విజయ్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సహాయ కార్యదర్శి మైఖేల్, తిరుపాలమ్మ, పుల్లమ్మ, వెంకటలక్ష్మి, సుగుణమ్మ, ప్రభాకర్, ఓబన్న, సుబ్బరాయుడు, విజయ్, చంటి, పి.సుధీర్ పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు : కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తమ హామీలను ప్రభుత్వాలు మరిచిపోతున్నాయని, ఒకటి కూడా పరిష్కారం కావడం లేదని మున్సిపల్ యూనియన్ గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ, మున్సిపల్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్‌కుమార్ తెలిపారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ప్రొద్దుటూరు మున్సిపల్ కార్యాలయం ఎదుట గురువారం కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ కార్మికులు ధర్నా నిర్వహించారు స్థానికంగా ఉన్న మున్సిపల్ కమిషనర్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మిగతావి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ పట్టణ కోశాధికారి రాఘవేంద్ర, మున్సిపల్ యూనియన్ కార్మిక సంఘ ఉపాధ్యక్షురాలు ప్రమీలమ్మ, నీతమ్మ, గురమ్మ, రమాదేవి, శాంతి పాల్గొన్నారు.


మున్సిపల్ కార్యాలయం వద్ద మాట్లాడుతున్న సత్యనారాయణ

భూ సమస్యల పరిష్కారానికే సదస్సులు


తహశీల్దార్ హరినాథ్‌రెడ్డికి వినతిపత్రమిస్తున్న రైతులు

ప్రజాశక్తి - వేంపల్లె

రైతులకున్న భూ సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసినట్లు టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని ముత్తుకూరు గ్రామంలో రెవెన్యూ సదస్సును ఏర్పాటు చేశారు. గ్రామ సభలో దాదాపు 700 ఎకరాలకు ఒన్ బి ఆడంగల్ రావడం లేదని తహశీల్దార్ హరినాథ్‌రెడ్డి దృష్టికి రైతులు తెచ్చారు. ఒన్ బి, అండగల్ రాని కారణంగా బీమా చెల్లించేందుకు రైతులు అవస్థలు పడుతున్నారని పక్కిరా రెడ్డి, లక్ష్మి నారాయణ పలువురు రైతులు గ్రామసభలో అధికారులకు తెలిపారు. పంట రుణాల రెన్యూవల్ చేయాలన్నా ఇబ్బందులు పడుతున్నామని రైతులు వివ రించారు. తహశీల్దారు హరినాథ్‌రెడ్డి మాట్లాడుతూ జనవరి 1 తర్వాత రైతుల ఫిర్యాదులకు పరిష్కారం చూపుతామన్నారు. రెవెన్యూ సిబ్బందికి రైతులు కూడా సహకరించాలన్నారు. సదస్సులో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, నామా వేమాకుమార్, డక్కా రమేష్, గ్రామ రైతులు జయరాం, శ్రీనివాసులురెడ్డి, రోషిరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, సర్వేయర్ గంగయ్య, విఆర్ఒలు పాల్గొన్నారు.

చాపాడు : రైతుల నుంచి రెవెన్యూ సదస్సులకు వచ్చే ప్రతి సమస్యకు తప్పకుండా పరిష్కారం చెబుతామని తహశీల్దార్ రమాకుమారి తెలిపారు. మండల పరిధిలోని చిన్నగురువలూరు సచివాలయంలో గురువారం రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి రైతులకు వెంటనే పరిష్కారం చేస్తున్నామన్నారు. ఎస్‌సి కాలనీలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కృష్ణారెడ్డి, రీసర్వే డిటి నారాయణస్వామి, ఆర్ఐ శివశంకర్‌రెడ్డి, సర్వేయర్ లక్ష్మీనారాయణ, విఆర్ఒ రామలక్షుమ్మ, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

తొండూరు : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సుల ద్వారా భూ వివాద సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని తహశీల్దార్ బి.రామచంద్రుడు పేర్కొన్నారు. మండలంలోని ఇనగలూరు గ్రామంలో గురువారం పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడుతూ రెవెన్యూ వివాదాలు పరిష్కరించడంలో బాధ్యతారాహిత్యాన్ని ఎట్టి పరిస్థితులల్లోనూ సహించేది లేదని అధికారులను హెచ్చరించారు. రెవెన్యూ సదస్సుల లక్ష్యాన్ని అర్థం చేసుకుని అంకితభావంతో పనిచేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో రీసర్వే డిటి రాజేశ్వరి, ఆర్ఐ ఏసోబు, విఆర్ఒ నరహరి, రైతులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ బి.రామచంద్రుడు


హైవేపై తడిసిన వరి ధాన్యాన్ని ఆరబెడుతున్న రైతులు

వరుస తుపాన్లతో వరి రైతుల్లో అలజడి

ప్రజాశక్తి - చాపాడు

వరుస తుపాన్లతో వరి రైతుల్లో తీవ్ర అలజడి నెలకొంటోంది. వరి నూర్పిడి సమయంలో ఇలా తుపాన్ల తాకిడీకి రైతులు అల్లాడిపోతున్నారు. దిగుబడి వచ్చిన పంటను నూర్పిడి చేసుకోలేక మానసిక ఆందోళనలో ఉన్నారు. నూర్పిడి చేసిన రైతులు ధాన్యాన్ని ఎలా కాపాడు కోవాల అని మథనపడుతున్నారు. ఈ ఏడాది ఇటీవల వస్తున్న తుపాన్లతో కెసి కెనాల్ పరిధిలోని రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. మండల పరిధిలో ఖరీఫ్ సీజన్‌లో వరి పంట సాగు చేశారు. ప్రస్తుతం నూర్పిడి పను ల్లో రైతులు బిజీగా ఉన్నారు. ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికి అంది వచ్చిన సమయంలో తుపాన్ రావడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. కళ్ల ఎదుటే వరి పంట నేలకొరుగుతుంటే పలువురు రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. నూర్పిడి చేయని పంటను రక్షిం చుకునేందుకు చాలా కష్టాలు పడుతున్నారు. నూర్పిడి చేసిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులు టార్పలిన్ పట్టలను కప్పుకుంటున్నారు. వర్షం ఆగితే ధాన్యాన్ని ఆరబెడుతున్నారు. మండల పరిధిలో ఖరీఫ్ సీజన్‌లో కుందూ, పెన్నా, కెసి కాలువ ఆధారంగా 12 వేల ఎకరాలకు పైగా వరి పం టను రైతులు సాగు చేశారు. ఇప్పటికే 2వేల ఎకరాల్లో పంట నూర్పిడి పూర్త యింది. మిగిలిన పంట అంతా నూర్పిడి దశలో ఉంది. అల్లాడుపల్లె, స్థానిక పిహెచ్‌సి వద్ద, రోడ్లపై ఖాళీ ప్రదేశాల్లో వరి ధాన్యాన్ని ఆరబెట్టుకుంటూ అవస్థలు పడుతున్నారు. అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి తమను ఆదుకోవాలని కోరుతున్నారు. తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని సూచిస్తున్నారు.


జమ్మలమడుగు : రంగా చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న జనసేన నేతలు

విలక్షణ ప్రజానాయకుడు 'వంగవీటి'

- కాపు సంఘం రాష్ట్ర నాయకులు ముళ్లపూడి నాగేశ్వరరావు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

వంగవీటి రంగా విలక్షణ ప్రజానాయకుడని రాష్ట్ర కాపు సంఘం నాయకులు ముళ్లపూడి నాగేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక ముద్దనూరు రోడ్డులోని విభిన్నప్రతిభావంతుల కమ్యూనిటీ భవనంలో రంగా వర్ధంతి సందర్భంగా గురువారం అమ్మ సేవాసమితి అధ్యక్షులు రమేష్‌బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంస్మరణ సభకు ముఖ్యఅతిథిగా నాగేశ్వరరావు, జిల్లా కాపునాడు అధ్యక్షులు సమతం రాము, పులివెందుల బలిజ సంఘం అధ్యక్షులు గూడూరు గురుప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు శ్రీకృష్ణదేవ రాయలు, వంగవీటి రంగా చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. పూల రమేష్‌బాబు సమకూర్చిన లగేజి బ్యాగులను 30 మంది విభిన్నప్రతిభావంతులకు పంపిణీ చేశారు. అన్నదానం నిర్వహించారు. విభిన్నప్రతిభావంతులకు చేయుతనందించిన పూల రమేష్ బాబు మిత్రబృందాన్ని వారు అభినందించారు. కడప జిల్లా బలిజ, కాపు సంక్షేమ సంఘం కన్వీనర్, ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ రమణ విభిన్నప్రతిభాంతుల శిక్షణా కేంద్రానికి రూ.20వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కడప జిల్లా కాపునాడు ఉపాధ్యక్షులు వెంకటేష్, పులివెందుల శ్రీకష్ణదేవరాయ బలిజ సంఘం కార్యదర్శి ఆంజనేయులు, సింహాద్రిపురం మండల బలిజ సంఘం అధ్యక్షులు తుపాకుల రాఘవేంద్ర, పులివెందుల విద్యాప్రదాత పాలెం దొరస్వామి నాయుడు మనవడు పాలెం శివశంకర్ నాయుడు, సంఘ కార్యవర్గ సభ్యులు సాగర్ బాబు, కృష్ణయ్య, పెద్ద వీరయ్య, బ్యాటరీ ప్రసాద్ పాల్గొన్నారు.

జమ్మలమడుగు రూరల్ : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగా అని జమ్మలమడుగు జనసేన కో -ఆర్డినేటర్ నల్లంశెట్టి నాగార్జున తెలిపారు. రంగా వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం నాగార్జున మాట్లాడుతూ భౌతికంగా మరణించి 36 ఏళ్లు అయినా ప్రజల గుండెల్లో నేటికీ జీవిస్తున్న మహోన్నత వ్యక్తి వంగవీటి మోహన రంగా అన్నారు. ఆయన ఆశయాలు, ఉద్యమం నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో రంగా మిత్ర మండలి జిల్లా అధ్యక్షులు అమ్మినగారి మురహరి, జనసేన సీనియర్ నాయకులు వనం గురుకుమార్, బిఎస్‌కె మల్లికార్జున, జనసేన పార్టీ ప్రోగ్రామ్ కమిటీ మెంబర్ పవన్‌కుమార్, జనసైనికులు మహబూబ్ బాషా, ఉదయ్ కిరణ్, సుధాకర్ పాల్గొన్నారు.


భూమిపూజ చేస్తున్న మారెడ్డి జోగిరెడ్డి

ఇనగలూరులో గుడి నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి - తొండూరు

మండలం పరిధిలోని ఇనగలూరు గ్రామంలో శ్రీ దత్తాత్రేయ, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాలకు గురువారం తుంగభద్ర ప్రాజెక్ట్ హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో తొండూరు మండల టిడిపి ఇన్‌ఛార్జి శివమోహన్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి కదిరి దస్తగిరిరెడ్డి (బాబు), మొరంరెడ్డి హరికిషోర్ కుమార్‌రెడ్డి, గ్రామ టిడిపి నాయకులు, కార్య కర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

పులివెందుల సబ్ జైలును సందర్శించిన జడ్జి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్


జైలు పరిసరాలను పరిశీలిస్తున్న బాబా ఫక్రుద్దీన్

సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ గురువారం పులివెందుల సబ్ జైలును సందర్శించారు. రిజిస్టర్లను, పరి సర ప్రాంతాలను పరిశీలిం చారు. ఈ సందర్భంగా లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధా న్యతను తెలి యజే శారు, జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహా యం, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం వివరాలను తెలియజేశారు. ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విష యాలను అడిగి తెలుసుకున్నారు. ఉచిత న్యాయ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, అనంతరం జైలు పరిసరాలను, వంటగదులను, వసతి గదులను, టాయిలెట్లను, రిజిస్టర్ లను పరిశీలించి తగు సూచనలను సలహాలిచ్చారు. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించారు. ఏవైనా సమస్యలుంటే పులివెందుల మండల న్యాయ సేవా సమితిని మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడపను సంప్రదించవచ్చు అన్నారు. కార్యక్రమంలో పులివెందుల సబ్ జైలు సూపరిం టెండెంట్ ప్యానల్ న్యాయవాది, పారా లీగల్ వాలంటరీలు, ఖైదీలు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE COURT, KADAPA
O.S. No. 482/2024

Union Bank of India, Rept. by its Branch Mana ger, 7 Roads Branch, Kadapa. **...Plaintiff**

Vs

T. Divya Bharathi, D/o. T. Mohan Babu, tailor, resident at D.No.1/1684-1, Yerramukkapalli, Kadapa city. **...Defendant**

NOTICE

The above referred the plaintiff bank has filed a suit for recovery amount in O.S.No. 482/2024, in the above court and same is posted for your appearance on 27.01.2025, at 10:30 A.M, if you are not appear before the Hon'ble Court, the Hon'ble court will take appropriate steps against you.

//By order of the Hon'ble Court//
G. VENKATESWARA REDDY,
Advocate
KADAPA.

IN THE COURT OF THE HON'BLE Ist ADDITIONAL DISTRICT JUDGE, KADAPA
E.P.No. 23/2024
IN
O.S.No. 57/2022
(On the file of Hon'ble 1st ADJ, Kadapa)

Shaik Fayaz Basha, S/o S.Rafiq Basha, aged about 35 years, Business, residing at D.No.53/304-9, Near Q&Q Super Market, Kagithalapenta, Kadapa City. **...Petitioner/D.Hr./Plaintiff**

Vs

Syed Amjad Ali, S/o Late S.Mohammad Jaffar, aged about 38 years, Government Employee, Resident of D.No.21/580, Palempapaiah Street, Kadapa City, Y.S.R.District. **...Respondent/J.Dr./Defendant**

NOTICE

పై దావాలోని డిక్రీ హోల్డర్, డిక్రీ షెడ్యూల్ దాఖల ఆస్తిని కోర్టు ద్వారా రిజిస్టర్ చేయించుటకు పై E.P. దాఖలు చేసినారు. నీ హాజరుకు గాను 20.01.2025 వాయిదా వున్నది. కావున ఆ దినం ఉదయం 10.30 గంటలకు పై కోర్టు నందు వాయిదా వున్నది. మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని పై తేదీన హాజరై ఆక్షేపణ వున్న యెడల తెలుపు కొనవలెను. లేనియెడల మీ పరోక్షంగా తీర్మానించబడును.

//By Order of Court//
P. IMRAN KHAN
Advocate,
Kadapa. Cell: 9573590823.

IN THE HON'BLE COURT OF THE X ADDL. CHIEF JUDGE- CUM- MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL, CITY CIVIL COURTS, AT ::HYDERABAD
M.V.O.P.NO. 3150 OF 2021

Between:
Y.Harisha & 4 others **...Petitioners**

AND

Sri L. Guru Prasad Reddy & 3 others ` **...Respondents**

To
(R-1)
Sri L. Guruprasad Reddy S/o. Kondareddy, aged about 21 years, Occ: Driver of Vehicle Scarpio car bearing No. AP 33 B 8118, R/o. H.No. 5-135, Ulavalapalli, Konduru, Kadapa Dist., Andhra Pradesh State - 516 218

NOTICE

Take Notice that the above claimants filed above OP for compensation against you. The case is posted to 28-01-2025 for your appearance. Hence appear before the above said Court on 28-01-2025 at 10.30 am or else the matter will be decided as per law.

(BY ORDER OF THE COURT)
C.S. CHOUDARY, M.A., B.L.,
Advocate
H.No. 13-6-439/1/A/29,
Balaji Nagar, Gudimalkapur,
Hyderabad-500 006,
Telangana State.